## మ్యానిఫెస్టో అంశాలపై
# ఇంటింటి ప్రచారం

- ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారాలు



దేవరకద్రలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



మూసాపేట : పెద్దమునగల్‌చేడ్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు

భూత్పూర్, అక్టోబర్ 29 : కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ కోరారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని గెలిపిస్తేనే మన గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని ప్రజలకు వివరించారు. అదేవిధంగా మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహాగౌడ్, కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు సత్తూర్ నారాయణగౌడ్, ప్రమీలా రాము, మనెమోని సత్యనారాయణ, నాయకులు గోప్లాపూర్ సత్యనారాయణ, వెంకటయ్య, బోరింగ్ నర్సింహులు, గడ్డంరాములు, గడ్డం ప్రేమ్‌కుమార్, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

### దేవరకద్రలో..

దేవరకద్ర, అక్టోబర్ 29 : సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ఆ పార్టీ మండలాధ్యక్షుడు జెట్టి నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి సీఎం కేసీఆర్ సహకారంతో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. మరోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణలో మరిన్ని పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తారన్నారు. సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయవెంకటేశ్, పట్టణాధ్యక్షుడు బాలరాజు, నాయకులు అంబేద్కర్, బాలరాజు, కుర్వ రాము, ఆంజనేయులు, పురేందర్‌గౌడ్, గోపాల్, రాజు పాల్గొన్నారు.

### భారీ మెజార్టీతో గెలిపించాలి

మూసాపేట(అడ్డాకుల), అక్టోబర్ 29 : ఉద్యమ నాయకుడు, బీఆర్ఎస్ పార్టీ వనపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేశారు. ఆదివారం అడ్డాకుల మండలంలోని పెద్దమునగల్‌చేడ్, బలీదుపల్లి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిని వివరిస్తూ, వచ్చే ఎన్నికల్లో గెలిస్తే చేపట్టే కార్యక్రమాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

### కొత్తకోటలో..

కొత్తకోట, అక్టోబర్ 29 : సీఎం కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టో అంశాలపై బీఆర్ఎస్ నేతలు ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలతోపాటు పట్టణంలోని పలు వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ వైస్‌చైర్మన్ వామన్‌గౌడ్ మాట్లాడుతూ కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలని ప్రతి కార్యకర్త గడప గడపకూ విస్తృత ప్రచారం నిర్వహించాలని, మహిళలకు సౌభాగ్య లక్ష్మి, అగ్రవర్ణ పేదలకు 119 నియోజకవర్గాల్లో గురుకులాలు, రూ.400కు సిలిండర్ వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, ఎంపీపీ గుంతమౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, వైస్ చైర్‌పర్సన్ జయమ్మ, కౌన్సిలర్లు కొండారెడ్డి, రాములుయాదవ్, సంధ్య, పద్మ, రామ్మోహన్‌రెడ్డి, తిరుపతయ్య, ఖాజమైనుద్దీన్, నాగన్నసాగర్, వహీద్, వసీం, మిసేక్, శ్రీనూజీ పాల్గొన్నారు.



కొత్తకోట : 8వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ నాగన్నసాగర్



భూత్పూర్ : 3వ వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న గోప్లాపూర్ సత్యనారాయణ

## ఆర్యవైశ్య మండలాధ్యక్షుడిగా సురేశ్



గుంత సురేశ్‌శెట్టిని సన్మానిస్తున్న ఆర్యవైశ్య నేతలు

కొత్తకోట, అక్టోబర్ 29 : పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య మండల ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర మహాసభ రాజకీయ కన్వీనర్ గుంత మల్లేశ్ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా గుంత సురేశ్‌శెట్టిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో మార్కెట్ డైరెక్టర్‌గా పని చేసిన అనుభవం ఉండడంతో ఆయన సేవలను గు ర్తించి అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అనంతరం గుంత సురేశ్‌శెట్టిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఐటీఐ చైర్మన్ గం గాధర్‌శెట్టి, మార్కెట్ డైరెక్టర్ భాస్కర్, వెంకటరమణ, చంద్రకాంత్, శ్రీనివాసులు, నర్సింహమూర్తి, వెంకటేశ్, సతీశ్‌కుమార్, కిశోర్ ఉన్నారు.

## ఉత్సాహంగా తైక్వాండో జట్ల ఎంపికలు

మహబూబ్‌నగర్‌టౌన్, అక్టోబర్ 29 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మహబూబ్‌నగర్ స్టేడియం మైదానంలో జిల్లా తైక్వాండో అండర్–14, 17 జట్ల ఎంపికలను నిర్వహించారు. ఎంపికలను ఎస్‌జీఎఫ్ సెక్రటరీ రమేశ్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతిఒక్కరూ మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని సూచించారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడాకారులు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. రాష్ట్రస్థాయి టోర్నీ ప్రతిభ చాటి పతకాలు సాధించాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో పీడీ వేణుగోపాల్, తైక్వాండో అసోసియేషన్ సెక్రటరీ సురేందర్‌బాబు, కోచ్‌లు శంకర్, రాజేశ్, వెంకటేశ్, సాయికీర్తన, వెంకటకృష్ణమానాయుడు, షఫీ, స్ఫూర్తి, వైష్ణవి పాల్గొన్నారు.



తైక్వాండో ఎంపికలు నిర్వహిస్తున్న దృశ్యం

## బీఆర్ఎస్‌లో చేరికలు

బాలానగర్, అక్టోబర్ 29 : సీఎం కేసీఆర్ పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు ఆదివారం మండలకేంద్రంలో బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు వైస్ ఎంపీపీ వెంకటాచారి అన్నారు. వారికి గులాబీ కండువాకప్పి పార్టీలోకి స్వాగతించారు. బీఆర్ఎస్ పార్టీలో అందరికీ సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మణ్‌నాయక్, గోపాల్‌రెడ్డి, రవికుమార్, యాదయ్య పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న నాయకులు

## ధైర్యంగా ఓటుహక్కును వినియోగించుకోవాలి



మదనాపురంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

మదనాపురం, అక్టోబర్ 29 : ఎన్నికల వేల ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా తమ అమూల్యమైన ఓటుహక్కును వినియోగించుకోవాలని ఆత్మకూరు సీఐ రత్నం అన్నారు. ఆదివారం సాయంత్రం మదనాపురం మండల కేంద్రంలో ప్రత్యేక బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తు ప్రజలకు రక్షణ కల్పించేందుకే పోలీస్ వ్యవస్థ ఉందని, పోలింగ్ సమయంలో ధైర్యంగా ఓటుహక్కు వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్సై మురళి, ఐటీబీపీ ఎస్సై సురేశ్, పోలీసులు పాల్గొన్నారు.